

ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేయాలి

ఎపి రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.మోహనరావు

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతుల వద్దనున్న ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఎపి రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.మోహనరావు, జిల్లా అధ్యక్షులు పి.చంద్రరావు, కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెలమల రమణ డిమాండ్ చేశారు. మండలంలోని చిలకపాలెంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు పంటలను తక్కువ ధరకు దళారులకు అమ్ముకొని నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 80 కేజీల ధాన్యం బస్తాను రూ.1911 కొనాల్సి ఉండగా... దళారులు, మిల్లర్లు రూ.1300 నుంచి రూ.1350కి 85 కేజీలు ధాన్యం తూకం వేసుకొని కొంటున్నారని తెలిపారు. నవంబరు ఒకటవ తేదీ నుంచి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, ధాన్యం కొనుగోలు చేస్తామన్న అధికారుల మాటలు ప్రకటనలకే పరిమితమయ్యాయని విమర్శించారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సొంత జిల్లాలోనే ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. రైతులు దళారుల బారినపడి నష్టపోతున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. బలవంతపు భూసేకరణలపై ఉన్న శ్రద్ధ పంటలు కొనుగోలు చేయడంపై లేదని విమర్శించారు. తుపాను కారణంగా తేమ శాతం, నాణ్యతా ప్రమాణాలు సడలించి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ-క్రాప్, సిసిఆర్ కార్డులతో నిమిత్తం లేకుండా వాస్తవ సాగుదారులైన కౌలు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని, మిలర్ల దోపిడీ నుంచి రైతులు, కౌలు రైతులను కాపాడాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు తోనంగి నందోడు, పి.కైలాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎపి రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మోహనరావు

అరెస్టులు... ఆంక్షలు

- పలాస ధర్నాకు అనుమతి నిరాకరించిన ప్రభుత్వం
- అడుగడుగునా పోలీసుల మోహరింపు
- నిర్బంధాన్ని ఎదురొడ్డి గ్రామాల్లోనే ఆందోళనలు
- కార్గో ఎయిర్‌పోర్టు ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలి
- ముక్తకంఠంతో ప్రజల డిమాండ్

వందలాది మంది పోలీసులు... ఎక్కడికక్కడ బారికేడ్లు... రహదారుల దిగ్బంధం.. దారిమళ్లింపులు... అడుగడుగునా పోలీసుల పహారా... అయినా ఇవేవీ కార్గో ఎయిర్‌పోర్టు ప్రభావిత గ్రామాల ప్రజలను అడ్డుకోలేకపోయాయి. పలాస ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుత ధర్నాకు ప్రభుత్వం అనుమతి నిరాకరించిన నేపథ్యంలో పట్టు వీడలేదు. గ్రామాల నుంచి కదలనీయకపోయినా వెన్ను చూపలేదు. గ్రామం చుట్టూ పోలీసులు పహారా కాసినా వెరవలేదు. తమ గ్రామంలోనే ఆందోళనకు దిగి ప్రభుత్వానికి తమ తీవ్ర నిరసన తెలిపారు. అరెస్టులు, ఆంక్షలతో తమ గొంతు నొక్కలేరని పాలకులకు హెచ్చరిక పంపారు.



వజ్రపుకొత్తూరు : ఒంకులూరులో గ్రామస్తులను గృహ నిర్బంధం చేసిన పోలీసులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి, పలాస, మందస, వజ్రపుకొత్తూరు

కార్గో ఎయిర్‌పోర్టుకు బలవంతపు భూసేకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ పలాస ఆర్‌డిఒ కార్యాలయం వద్ద మంగళవారం మహా ధర్నా చేపట్టేందుకు కార్గో ఎయిర్‌పోర్టు వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు వారం రోజులుగా కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఇదిగో అదిగో అనుమతిస్తామంటూ మాయమాటలు చెప్పిన పోలీసులు చివరకు అనుమతి ఇవ్వలేమంటూ ఈనెల 17న సాయంత్రం నాయకులకు తేల్చిచెప్పారు. అనుమతి నిరాకరించడంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం పెల్లుబికింది. మహా ధర్నాలో ఎలాగైనా పాల్గొని తమ నిరసన తెలపాలని నిర్ణయించుకున్నారు. ధర్నాకు వస్తారన్న సమాచారంతో గ్రామాల్లో సోమవారం రాత్రి నుంచే పోలీసు బలగాలను ప్రభుత్వం మోహరించింది. గ్రామ సరిహద్దులను దిగ్బంధించింది. పలాసకు వచ్చే అన్ని మార్గాల్లో పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేసి రాకపోకలను నియంత్రించారు. కుటుంబ అవసరాల కోసం బయటకు వెళ్దామన్నా వెళ్లనీయకుండా ఆటోలు, ద్విచక్ర వాహనాలను పోలీసులు అడ్డుకున్నారు. ప్రతి వాహనాన్నీ తనిఖీ చేసి, వ్యక్తుల వివరాలు తెలుసుకున్న తర్వాతే లోపలికి అనుమతించారు. అటు తాళభద్ర, కోసంగిపురం జంక్షన్, పాత జాతీయ రహదారి మూడు రోడ్ల కూడలి, పలాస జూనియర్ కళాశాల జంక్షన్లలో పోలీసుల బలగాలన మోహరించారు. ఆర్‌డిఒ కార్యాలయం రహదారి పొడవునా ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు.



ఒంకులూరులో పహారాను పర్యవేక్షిస్తున్న ఎఎస్‌పి శ్రీనివాసరావు

గ్రామాల్లో పోలీసుల పహారా

ఎయిర్‌పోర్టుకు వ్యతిరేకంగా బలవంతపు భూసేకరణ చేయొద్దంటూ పలాస ఆర్‌డిఒ కార్యాలయం వద్ద మహా ధర్నాకు అనుమతి నిరాకరించిన నేపథ్యంలో ప్రజలు గ్రామాల్లోనే ఆందోళనలకు దిగారు. మందస మండలం బిడిమిలో సమీప గ్రామాల ప్రజలు స్థానికంగా ఉన్న కమ్యూనిటీ భవనం వద్ద సమావేశమయ్యారు. అనంతరం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎయిర్‌పోర్టుకు సెంటు భూమి ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు. ఎయిర్‌పోర్టు ప్రతిపాదన రద్దు చేయాలని, బలవంతపు భూసేకరణ ఆపాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎయిర్‌పోర్టు వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షులు కొమర వాసు, స్థానిక సర్పంచ్ పొట్టి ధర్మారావు, వైఎస్ఆర్ ఉద్యాన యూనివర్సిటీ మాజీ బోర్డు సభ్యులు బత్తిని లక్ష్మణ్, రాంపురం మాజీ సర్పంచ్ బడి సాంబమూర్తి, జుత్తు భూపతి, పోతనపల్లి అరుణ, కుసుమ, బత్తిని నాగవేణి తదితరులు పాల్గొన్నారు.



మందస : పెద్ద బిడిమిలో నిరసన తెలుపుతున్న ప్రజలు

అడుగడుగునా చెక్‌పోస్టులు

అటు వజ్రపుకొత్తూరు మండలం ఒంకులూరులోనూ ధర్నాకు వెళ్తున్న వారిని పోలీసులు అడ్డుకున్నారు. ధర్నాకు వెళ్తే కేసులు పెడతామంటూ పోలీసులు బెదిరింపులకు దిగారు. గరుడుభద్ర, అక్కుపల్లి, గడూరు కూడళ్లలో పోలీసులు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి రాకపోకలను నియంత్రించారు. ఆటోలు, ఇతర వాహనాలను తనిఖీలు చేసి అనుమతించారు. ఒంకులూరు గ్రామంలో అయితే ఊరు చుట్టూ పోలీసులను మోహరించారు. అదనపు ఎస్‌పి శ్రీనివాసరావు, కాశీబుగ్గ డిఎస్‌పి లక్ష్మణరావు, కాశీబుగ్గ రూరల్ సిఐ తిరుపతి గ్రామంలో ఒంటిగంట వరకు తిష్ట వేశారు. ప్రభుత్వం, పోలీసుల తీరుపై స్థానిక సర్పంచ్ ప్రతినిధి జోగి అప్పారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం కాలరాస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

వామపక్ష నాయకుల అరెస్టు, విడుదల

ఉదయం ఆరు గంటల నుంచే వామపక్ష నాయకుల అరెస్టులను పోలీసులు మొదలుపెట్టారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావును కాశీబుగ్గ ఎస్ఐ నరసింహమూర్తి పలాస మండలం మాకన్నపల్లి వద్ద అదుపులోకి తీసుకొని సోంపేట పోలీస్‌స్టేషన్‌కి తరలించారు. సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో సొంత పూచీకత్తుపై వారిని విడుదల చేశారు.

అక్రమ అరెస్టులకు ఖండన

వామపక్ష నాయకుల అక్రమ అరెస్టులు, ప్రజాసంఘాల నాయకులకు బెదిరింపులను ఎపి రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.మోహనరావు, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు వేర్వేరు ప్రకటనల్లో తీవ్రంగా ఖండించారు. పలాస ఆర్‌డిఒ కార్యాలయం వద్ద మహా ధర్నాలో పాల్గొనేందుకు వెళ్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, న్యూడెమోక్రసీ నాయకులు వంకల మాధవరావును అరెస్టు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఒంకులూరు గ్రామంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న రైతుసంఘం జిల్లా కార్యదర్శి పోలాకి ప్రసాదరావు, జీడి రైతుసంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్‌ను పోలీసులు బెదిరించి సంతకాలు చేయించుకుని బయటకు పంపడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు.

రాత..? కోత..?

ఉపాధ్యాయులకు టెట్ పరీక్షపై నేడు నిర్ణయం



ప్రజాశక్తి - టెక్కలి

జాతీయ విద్యా మండలి మార్గదర్శకాల మేరకు సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు టెట్ పరీక్ష ఉత్తీర్ణులు కావాలనే నిబంధన ఉపాధ్యాయుల్లో గుబులు రేపుతోంది. 2000కు ముందు బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయులు సుప్రీంకోర్టు తీర్పు మేరకు టెట్ పరీక్ష రాసి ఉత్తీర్ణులు కావాలనే నిబంధనలు విధించారు. దీంతో ఇన్ సర్వీసు ఉపాధ్యాయుల్లో ఆందోళన నెలకొంది. ఐదేళ్లలో ఉద్యోగ విరమణ చేయనున్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి సడలింపు ఇచ్చింది. ఉద్యోగం చివరి దశలో మళ్లీ టెట్ పరీక్ష రాయాలనే నిబంధన విద్యాశాఖ విధించడంతో ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ వృత్తికి అవసరమైన శిక్షణ పూర్తి చేసి, డిఎస్‌సి పరీక్ష రాసి అందులో ప్రతిభ కనబరిస్తేనే ఉపాధ్యాయునిగా విధుల్లోకి తీసుకుంటారని, అటువంటిది ఇప్పుడు మళ్లీ టెట్ పరీక్ష ఉత్తీర్ణులు కావాలని ప్రభుత్వం ఆదేశించడంలో ఆంతర్యమేమిటని ఉపాధ్యాయ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఈ విషయమై పిడిఎఫ్ ఎమ్మెల్సీలూ రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చారు. దీనిపై ఉపాధ్యాయుల్లో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున నిరసన వ్యక్తం కావడంతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఈ విషయమై కేంద్రంతో మాట్లాడతానని హామీనిచ్చారు. ఇన్ సర్వీస్ టీచర్లు టెట్ పరీక్ష రాయాలా? వద్దా? అనే దానిపై త్రిపుర వర్సెస్ సజల్దేవ్ టెట్ అంశంపై బుధవారం సుప్రీంకోర్టులో విచారణకు రానుంది. దీనిపై కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు ఇన్‌సర్వీస్ టీచర్లు టెట్ పరీక్ష రాయాలా? వద్దా? అనే అంశంపై ఆధారపడి ఉంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌తో జాతీయ విద్యా మండలి అధికారులు మంగళవారం సమావేశమయ్యారు. దీని తర్వాత కేంద్ర కేబినేట్‌కు నోట్ పెట్టనున్నారు. ఇదిలా ఉండగా టెట్ పరీక్ష రాసేందుకు నోటిఫికేషన్‌ను ప్రభుత్వం జారీ చేసింది. ఈనెల 23వ తేదీ లోగా టెట్ పరీక్ష ఫీజు చెల్లించాలి. దీంతో సుప్రీం కోర్టు బుధవారం వెలువరించే తీర్పుపై ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్నారు.

మెరుగైన బ్యాంకు సేవలే లక్ష్యం

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

మెరుగైన సేవలే లక్ష్యంగా బ్యాంకులు ముందుకు సాగాలని, లక్ష్యాల మేరకు రుణాలు అందజేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. జిల్లాస్థాయి లీడ్ బ్యాంక్ కమిటీ సమావేశాన్నికలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో మంగళవారం నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల అధికారులతో సంక్షేమ పథకాలు అమల్లో బ్యాంకుల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ, విద్యార్థులకు ఎడ్యుకేషన్ రుణాల మంజూరు, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన లావాదేవీలు సకాలంలో జరిగేలా చూడాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సహకరించాలని, జాప్యం లేకుండా సకాలంలో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కావాలని చెప్పారు. బ్యాంకులతో అనుసంధానమైన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధికి కారణమైన బ్యాంకు సేవలపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. స్వయం సహాయక సంఘాలకు అందజేస్తున్న రుణాలు, కిసాన్ వికాస్ యోజన, పి.ఎం.ఇ.జి.పి, పి.ఎం.ఎఫ్.ఎం.ఇ తదితర రుణాలపై ఆరా తీశారు. క్లస్టర్ క్యాంపుల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. సంక్షేమ పథకాల అమల్లో బ్యాంకులు కీలకమని స్పష్టం చేశారు. జాప్యం లేకుండా సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పిఎం సూర్యఘర్ రుణాలు, రైతులకు మంజూరు చేసే డ్రోన్ల కోసం బ్యాంకులు విరివిగా రుణాలు అందజేయాలన్నారు. చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు, వ్యాపార యూనిట్లు ఏర్పాటుకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, ఎల్.డి.ఎం పి.శ్రీనివాసరావు, యూనియన్ బ్యాంకు రీజనల్ హెడ్ పి.రాజా, వ్యవసాయ శాఖ జెడి మనోహర్ ప్రసాద్, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి గడ్డెమ్మ, మత్స్య శాఖ జెడి సత్యనారాయణ, అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

కొత్త కలెక్టరేట్‌లో శాఖలకు గదుల ఖరారు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

కొత్తగా నిర్మిస్తున్న సమీకృత కలెక్టరేట్ ప్రాంగణంలో 84 ప్రభుత్వ శాఖలకు గదుల కేటాయింపు ప్రక్రియ కొలిక్కి వచ్చిందని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌తో కలిసి 84 ప్రభుత్వ శాఖలకు గదుల కేటాయింపుపై మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ శాఖ పాత కార్యాలయాల నుంచి పనికిరాని ఎలక్ట్రానిక్ వ్యర్థాలను (ఈ-వ్యర్థాలను) తీసుకురావడానికి వీల్లేదని స్పష్టం చేశారు. వాటిని ప్రభుత్వ అనుమతితో వేలం వేసి పారవేయాలని తెలిపారు. గ్రౌండ్ ఫ్లోర్ నుంచి మూడో అంతస్తు (థర్డ్ ఫ్లోర్) వరకు ఏయే శాఖలకు ఏ గదులు కేటాయించారో వివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించి తగులు సూచనలు చేశారు. కింది అంతస్తులోని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ (డిపిఆర్ఒ) కార్యాలయాన్ని నమూనాగా తీర్చిదిద్దామని, అధికారులు దాన్ని పరిశీలించి తమ అవసరాల మేరకు మార్పులు సూచించుకోవచ్చని తెలిపారు.

కొత్త భవనంలోకి మారే ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు ప్రతి శాఖ సహకరించాలని కోరారు. ఈ తరలింపులో భాగంగా ప్రతి శాఖ తమ ఉద్యోగుల సంఖ్య, ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు, కేడర్ల వారీగా సిబ్బంది వంటి వివరాలను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. కొత్త కార్యాలయాలకు సంబంధించిన కరెంటు బిల్లులు ఆయా శాఖలే భరించాలని తెలిపారు. కలెక్టరేట్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు త్వరలోనే పూర్తవుతాయని, శాఖాధిపతులతో కలిసి స్వయంగా నూతన భవనాన్ని పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. మిగిలి ఉన్న పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు ఆర్ అండ్ బి శాఖ ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మణమూర్తి, ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

పిఎసిఎస్‌ల బలోపేతానికి చర్యలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు బలోపేతమే ప్రభుత్వ లక్ష్యమని డిసిఎంఎస్ చైర్మన్ చౌదరి అవినాష్ అన్నారు. పట్టణంలోని డిసిఎంఎస్ కార్యాలయంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలను మంగళవారం ప్రారంభించారు. సొసైటీ కార్యాలయ ఆవరణలో సహకార జెండాను ఆవిష్కరించి, సహకార శాఖ అధికారులు, సిబ్బందితో జిల్లా సహకార అధికారి బి.మురళీకృష్ణ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సహకార సంఘాలు వెనుకబడుతున్నాయని, వాటిని ప్రోత్సహించే దిశగా ఏటా సహకార వారోత్సవాలను నిర్వహించుకున్నట్లు తెలిపారు. డిసిఎంఎస్‌లో ఉన్న ఖాళీ స్థలాలు, గోదాములను వ్యాపార అభివృద్ధికి ఉపయోగించడంలో భాగంగా అరసవల్లిలో ఫంక్షన్ హాల్, మినీ క్రికెట్ స్టేడియంను నిర్మాణం ద్వారా సంస్థకు ఒక స్థిరమైన ఆదాయం సమకూరుతుందన్నారు. పి.ఎం.బి.జె.కె మెడికల్ షాపు ద్వారా ప్రజలకు బ్రాండెడ్ మెడిసిన్ అతి తక్కువ రేట్లకు అందుతోందని, అదేవిధంగా ఒక ప్రావిజన్స్ డిపార్టమెంట్ స్టోర్‌ను ఏర్పాటు చేసి, ప్రజలకు నిత్యావసర సరుకులు మార్కెట్ రేట్ల కన్నా తక్కువకు అమ్మకం చేస్తామని తెలిపారు. డిసిఎంఎస్‌ను అత్యున్నత సంస్థగా అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా సహకార ఆడిట్ అధికారి చంటిబాబు, టెక్కలి డివిజనల్ సహకార అధికారి కె.మురళీకృష్ణ, పోలాకి పిఎసిఎస్ చైర్మన్ బి.భాస్కరరావు, జిల్లా సహకార కార్యాలయ సూపరింటెండెంట్ కె.దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.



సహకార జెండాను ఆవిష్కరిస్తున్న డిసిఎంఎస్ చైర్మన్ అవినాష్

చరిత్రను యువత అధ్యయనం చేయాలి

ప్రజాశక్తి - అరసవల్లి

కళింగాంధ్ర చరిత్రను యువత తెలుసుకోవడంతో పాటు అధ్యయనం చేయాలని రచయిత, ప్రొఫెసర్ కె.ఎస్ చలం అన్నారు. నగరంలోని ఎన్‌టిఆర్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో నిర్వహిస్తున్న సిక్కోలు పుస్తక మహోత్సవంలో భాగంగా ఎనిమిదో రోజు మంగళవారం కాళీపట్నం రామారావు సాహిత్య వేదికపై 'కళింగాంధ్ర చరిత్ర - వర్తమానం' అంశంపై చర్చాగోష్ఠి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ చరిత్రలను యువత తెలుసుకుని రచనలు చేయాలన్నారు. పాలకులే తెలుగు భాషను మృత భాషగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రచయిత గార రంగనాథం మాట్లాడుతూ జిల్లాలో చారిత్రాత్మక ప్రదేశాలున్నాయని, వాటిని వెలుగులోకి తీసుకురావడంలో వెనుకబడ్డామన్నారు. జయపాల్‌రావు మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులను ఎదురించడంలో గిరిజనుల కృషి ఉందన్నారు. రచయిత దుప్పల రవీంద్ర మాట్లాడుతూ ప్రాచీన ఆలయాలు, శిల్ప సంపద ఉన్నా వాటి గురించి ఎవరూ రచనలు చేయకపోవడం వల్ల చరిత్ర కనుమరుగైందన్నారు. అనంతరం రచయిత కె.ఎస్ చలం రచించిన 'దక్షిణాన సంక్షోభంలో ఆంధ్రప్రదేశ్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. సందువ, దేశం లోపల యుద్ధం పుస్తకాలను బాడాన శ్యామలరావు పరిచయం చేశారు. అనంతరం కవితా పఠనం చేశారు.



సమాజమా మేలుకో ఏకపాత్రాభినయం

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యాన పర్యావరణం పరిరక్షణపై పూజారి గోవిందరావు అవగాహన కల్పించారు. ఇప్పిలి జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థి సోను అనిల్ తన తండ్రి రైతు పొలంలో ట్రాక్టర్‌లో పెట్రోల్ పోసి దున్నడం, వ్యవసాయ పనులకు పడుతున్న కష్టాలను చూసి రూ.ఐదు వేల వ్యయంతో తయారు చేసిన అగ్రికల్చర్ సోలార్ సైకిల్‌ను ప్రదర్శించారు. బొడ్డేపల్లి జనార్దన్ ఆధ్వర్యాన సమాజమా మేలుకో ఏకపాత్రాభియన ప్రదర్శన అలరించింది. చిలకపాలెంకి చెందిన కోదాడ రామారావు ఆధ్వర్యాన రైతు కోసం జానపద నృత్య రూపకం ఆకట్టుకుంది.

నేడు, రేపు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు




సోలార్ సైకిల్‌ను ప్రదర్శిస్తున్న విద్యార్థి అనిల్

సిక్కోలు పుస్తక మహోత్సవంలో భాగంగా ఈనెల 19, 20వ తేదీల్లో మధ్యాహ్నం మూడు గంటలకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు. సిక్కోలు ప్రాముఖ్యతను ప్రతిబింబించే చిత్రంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించనున్నారు. ఆధునిక సమాజంలో పుస్తకం పాత్రపై వ్యాసరచన పోటీలను నిర్వహించనున్నారు.

నేటి కార్యక్రమాలు

నాలుగు గంటలకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యాన పట్టణ ప్రాంత కాలుష్యం - పరిష్కారం అంశంపై విద్యార్థులకు అవగాహన, ప్రయోగాలు. ఐదు గంటలకు 'జాతీయోద్యమంలో కళింగాంధ్ర' చర్చాగోష్ఠి. అనంతరం స్వాతంత్రోద్యమంలో సిక్కోలు వీరులు, ఇలాంటి ఓ ప్రయాణం, కళా పూర్ణోదయంలో లయతరంగం పుస్తకాలు ఆవిష్కరణ. అనంతరం కవితా పఠనం.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రచయితలు


అభినందిస్తున్న కౌన్సిలర్లు

తైక్వాండో విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఈనెల 15,16 తేదీల్లో కాకినాడ సూర్య కళా మందిర్‌లో నిర్వహించిన 14వ సబ్ జూనియర్, కేడేట్, సీనియర్ రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో ఇచ్ఛాపురం తైక్వాండో విద్యార్థులు పాల్గొన్నారు. పలు విభాగాల్లో విజేతలుగా నిలిచి బంగారు పతకాలను సాధించారు. ఈ మేరకు స్థానిక తైక్వాండో శిక్షణాలయంలో మంగళవారం అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కోచ్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఓవర్ 59 కేజీ కేడేట్ క్యాటగిరిలో పి.వర్షిని బంగారు పతకం, సబ్ జూనియర్ విభాగంలో అండర్ 32 కేజీ కేటగిరిలో బి.ఏశ్విత బంగారు పతకం, అండర్ 25 కేజీ కేటగిరిలో బి.మోక్షిత్ సిల్వర్ మెడల్, అండర్ 29 కేజీ కేటగిరిలో బి.మోక్ష బ్రాంజ్ మెడల్, అండర్ 38 కేటగిరీలో హేమసాగర్ బ్రాంచ్ మెడల్ కెడేట్ విభాగంలో పిలక అక్షజ్‌రెడ్డి, జి.అభిరామ్ బ్రాంచ్ మెడల్స్ సాధించారు. అలాగే సీనియర్ కేటగిరిలో ఓవర్ 73 కేజీలు అనపాన అను సిల్వర్ మెడల్, అండర్ 63 కేజీ కేటగిరిలో ఎస్.లక్ష్మణరావు బ్రాంజ్ మెడల్ సాధించారు. బంగారు పతకం సాధించిన వర్షిని ఈనెల 20 నుంచి పంజాబ్ రాష్ట్రంలో నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రతినిధి పిలక విజయ్‌కుమార్, సుగు ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న భాగ్యలక్ష్మి

మత్స్య రైతులకు అవగాహన

ప్రజాశక్తి- ఆమదాలవలస

పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రపంచ ఎఎంఆర్ అవగాహన వారం సందర్భంగా చేపలు, రొయ్యల రైతులకు యాంటీబయోటిక్స్ వాడకంపై శాస్త్రవేత్తలు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మితిమీరిన మందుల వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలు వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు మానవుల ఆరోగ్యంపై కూడా ఆ ప్రభావం ఉంటుందని వివరించారు. నాణ్యమైన చేప, రొయ్య ఉత్పత్తులను వినియోగదారులకు అందించాలని సూచించారు. కేంద్ర మత్స్య సాంకేతిక సంస్థ ప్రధాన శాస్త్రవేత్త బి.మధుసూదనరావు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం రొయ్యల చేపల పెంపకంలో ఉన్న వ్యాధుల యాజమాన్యం యాంటీబయోటిక్స్ వాడటం వల్ల కలిగే నష్టాలు అంతర్జాతీయ మార్కెట్లో ఈ యాంటీబయోటిక్స్ వాడటం వల్ల ఏర్పడిన ఒడిదుడుకులను వివరించారు. కార్యక్రమంలో సిఐఎఫ్‌టి శాస్త్రవేత్త డాక్టర్ అహమ్మద్ భాష కెవికె మత్స్య శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్.బాలకృష్ణ పాల్గొన్నారు.

పుస్తక మహోత్సవానికి స్పందన

ప్రజాశక్తి- అరసవల్లి

శ్రీకాకుళం నగరంలో తొలిసారిగా వందకు పైగా పుస్తక ప్రచురణ సంస్థలతో సిక్కోలు పుస్తక మహోత్సవానికి మంచి స్పందన వస్తుంది. ఈ పుస్తక మహోత్సవం సిక్కోలు పుస్తక కమిటీ, జన విజ్ఞాన వేదిక, మరికొన్ని సాహిత్య సంస్థలు సహకారంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయితే ఇందులో మహిళా రచయిత్రిలూ కొంతమంది పుస్తక మహోత్సవానికి వస్తూ ఉండడం సాయంత్రం 4 నుంచి రాత్రి 10 వరకు ఈ మహోత్సవ కార్యక్రమాలను వీక్షిస్తున్నారు. ఈ సందర్భంగా కొంతమంది మహిళా రచయిత్రిల అభిప్రాయాలు ఇలా ఉన్నాయి.

ఇంటిల్లిపాదీ సందర్శించాలి

తను రచించిన దీర్ఘ కవితలు, కథలు, పత్రికలకు రాసిన వ్యాసాలు, మేనరకాలు, వజ్రోత్సవం, వంటి పుస్తకాలు పుస్తక మహోత్సవ పుస్తక ప్రదర్శనలో ఉంచా. రోజూ పుస్తక మహోత్సవానికి వస్తున్నాను. తను రచించిన 'నా కోడి నా కుంపటి పుస్తకాన్ని' సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావుకు అందజేశాను. ఈ పుస్తక మహోత్సవ ప్రియులకు, విద్యార్థులకు జ్ఞానజ్యోతి మహోత్సవం. ఇలాంటి పుస్తక మహోత్సవాలకు ఇంటిల్లిపాదీ వెళ్లి చదవాలి. అలాగే ఇంట్లో చదువుకున్న పిల్లలకూ ఇలాంటి పుస్తక ప్రదర్శనలకు తీసుకుకెళ్లి వారిలో విజ్ఞానాన్ని పెంపొందించాలి.

- పత్తి సుమతి, రచయిత్రి, విశ్రాంత ప్రొఫెసర్

విజ్ఞాన మహోత్సవం



పుస్తకం మహోత్సవం పెట్టి విద్యార్థులకు ఒక విజ్ఞాన మహోత్సవం. రోజూ క్రమం తప్పకుండా వచ్చి కావాల్సిన పుస్తకాలను కొనుగోలు చేస్తున్నాను. అలాగే కవిసమ్మేళనంలో పాల్గొంటున్నారు. స్వామి వివేకానంద రచనలు పుస్తకాలను కొనుగోలు చేస్తున్నాను.

- పి.మాలతి, ఉపాధ్యాయులు


పుస్తకాలను తిలకిస్తున్న పుస్తక ప్రియులు


ప్రయోగాలను పరిశీలిస్తున్న విద్యార్థినులు


గోవిందరావుకు పుస్తకాన్ని అందజేస్తున్న రచయిత సుమతి

ముందే పండగ వచ్చింది



పుస్తక మహోత్సవంతో సిక్కోలుకు ముందే సంక్రాంతి పండగ వచ్చింది. తనకు పుస్తకం చదవడం అంటే ఎంతో ఇష్టం. యండమూరి వీరేంద్రనాథ్ లాంటి రచయతలు రచించిన పుస్తకాలు, పరవస్తు చిన్నయ్య సూరి కథలు, మా పాఠశాలలో పిల్లలకు ఉపయోగపడే పుస్తకాలు కొనుగోలు చేసుకుని తీసుకెళ్తున్నా. రోజూ సాయంత్రం 4 గంటలకు వచ్చి రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు పూర్తయ్యే వరకు ఉంటున్నా.

- తంగి ఎర్రమ్మ, రచయిత, ఉపాధ్యాయులు

ఆనందంగా ఉంది



బిఎస్‌సి పూర్తి చేసి పలు ఉద్యోగాల కోసం రోజూ గ్రంథాలయానికి వెళ్లి పోటీతత్వ పుస్తకాలు చదువుతున్నాం. తన తండ్రితో తెలుగు రచయతల వేదికకు, ఇంకా గ్రంథాలయంలో నిర్వహించే సాహిత్య కార్యక్రమాల్లో పాల్గొంటూ కవితలు చదువుతాను. పుస్త మహోత్సవం పెట్టడం ఆనందంగా ఉంది. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యాన వైజ్ఞానిక కార్యక్రమాలనూ రోజూ గమనిస్తూ ఉన్నాను. విద్యార్థులు చాలామంది వస్తున్నారు. కార్యక్రమాలు చాలా బాగుంటున్నాయి.

- రోణంకి దివిజ, విద్యార్థిని

జీవిత పోరాటంలో కాలిన ఆశలు

కవిటి: జీవనోపాధి కోసం తమ ఊరు, తమ ఇల్లు వదిలి వేల కిలోమీటర్ల దూరం వెళ్లే వలస కూలీల జీవితం ఎంత కఠినమో కపాసుకుద్దికు చెందిన వంక. చంద్రరావు పరిస్థితి మరోసారి రుజువు చేసింది. కుటుంబం కోసం రెండు రూకలు సంపాదించాలని గుజరాత్‌కు వలస వెళ్లిన చంద్రరావు రెండు రోజుల క్రితం అక్కడి సముద్రంలో తోటి మత్స్యకారులతో కలిసి వేటకు వెళ్లిన సమయంలో బోటులోని గ్యాస్ స్టవ్ పేలిపోవడంతో శరీరం మొత్తం కాలిపోయింది. కడలి మధ్యలో సంభవించిన ఈ అనూహ్య ప్రమాదం అతడి జీవితానికే కాకుండా కుటుంబ భవిష్యత్‌కూ చీకట్లు తెచ్చింది. తోటి మత్స్యకారులు వెంటనే ఆస్పత్రికి తరలించినా గాయాల తీవ్రత కారణంగా ఆయన పరిస్థితి విషమంగా మారింది. ప్రాణాలను కాపాడేందుకు అత్యవసర శస్త్రచికిత్స అవసరమని, దానికి సుమారు రూ.6 లక్షలు వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. రోజు వారీ కూలీపై కుటుంబం నెట్టుకొస్తున్న సమయంలో ఇంత పెద్ద ఆపద ఎదురవడంతో అతని కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఈ పరిస్థితుల్లో రెక్కాడితే గానీ డొక్కాడని చంద్రరావు కుటుంబాన్ని ఆదుకోవాలని, మానవత్వం చూపించాలని గ్రామస్తులు, బంధువులు, దాతలకు విజ్ఞప్తి చేస్తున్నారు. తాము ఎదుర్కొంటున్న ఈ కఠిన పరిస్థితిలో సహాయం అందిస్తే ఒక ప్రాణంతో పాటు ఒక కుటుంబ భవిష్యత్ నిలబెట్టినవారవు తారని చంద్రరావు కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.


తీవ్రంగా గాయపడిన చంద్రరావు

నేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి- బూర్జ


ఉషారాణి, ఎఒ

మండలంలోని పెద్దపేట గ్రామ రైతు సేవా కేంద్రం వద్ద బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తామని వ్యవసాయశాఖ అధికారి డి.ఉషారాణి ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలన్నారు. అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం విడుదల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆమె తెలిపారు ఈ కార్యక్రమానికి రైతులందరూ పాల్గొనాలని కోరారు.


మాట్లాడుతున్న మల్లేశ్వరరావు

పింఛను మంజూరు చేయాలి

ప్రజాశక్తి- లావేరు

నాయీబ్రాహ్మణుల కళాకారులకు పింఛన్లు మంజూరు చేయాలని ఈ సంఘం మండల అధ్యక్షులు రొంపివలస మల్లేశ్వరరావు కోరారు. మండలంలోని బుడుమూరు సంతతోటలో నాయీబ్రాహ్మణుల సంఘం మండల కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక భవనం నిర్మించాలన్నారు. 50 ఏళ్లు నిండిన వారికి పింఛన్లు మంజూరు చేయాలన్నారు. బిసి కార్పొరేషన్ ద్వారా రాయితీపై వృత్తి రుణాలు మంజూరుకు ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడుల దృష్టికి తీసుకెళ్లి మంజూరుకు కృషి చేయాలని తీర్మానించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు వైద తవిటయ్య, ప్రధాన కార్యదర్శి బి.కృష్ణ, సభ్యులు బి.కృష్ణదేవరాపల్లి శ్రీనివాసరావు, అప్పన్న, చిట్టిపుడు పాల్గొన్నారు.


నిల్వ ఉన్న ఇసుక

అక్రమంగా ఇసుక నిల్వ

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టి క్షేత్రస్థాయిలో అమలు చేయాలనుకుంది. కానీ, ఆ విధానం సక్రమంగా అమలు కాలేదు. ప్రభుత్వం తెచ్చిన ఇసుక విధానం ఆరు నెలల వరకు రూ.800 నుంచి రూ.వెయ్యి వరకు అమ్మకాలు జరిగాయి. ఆ తరువాత కాలంలో ఈ ఇసుకను ఆసరాగా చేసుకొని అక్రమార్కులు చెలరేగిపోయారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి చేరటంతో అక్రమార్కులు కొన్నేళ్లుగా గుప్పుచుప్పుగా ఉన్నారు. ఇటీవల వరదలు రావడంతో మండలంలోని మండల పరిధిలో పొన్నాడ. చిలకపాలెం సమీపంలో హరినామ అక్కివలస వద్ద ఓ లేవుట్‌లో ఈ ఇసుకను ఈ ఇష్క్ మాఫియా డంపు చేస్తుంది. రాత్రి వేళల్లో గుట్టుగా లారీలకు ఎత్తి బయటకు అధిక రేట్లకు అమ్మకాలు చేపడుతున్నారు.


శ్రీనివాసరావుతో టిడిపి నాయకులు

టిడిపి రాష్ట్ర అధ్యక్షులను కలిసిన నాయకులు

కొత్తూరు: టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును విశాఖపట్నం తన క్యాంప్ కార్యాలయంలో మండల టిడిపి నాయకులు మంగళవారం కలిశారు. మండలంలోని టిడిపి బలోపేతంపై చర్చించారు. ఆయనను కలిసిన వారిలో టిడిపి మండల అధ్యక్షులు అగతముడి మాధవరావు, మండలం వ్యవసాయ సహకార సంఘం సమితి అధ్యక్షులు మాతల గాంధీ, మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సమితి మాజీ అధ్యక్షులు అగతముడి అరుణ్ కుమార్, ఎంపిటిసి మాజీ సభ్యులు బూరాడ నీలంనాయుడు, బూరడ మోహనరావు, విశ్వనాథుల షణ్ముఖరావు, బుజ్జి బర్రి గోవిందరావు, రౌతు అనంతరావు, రౌతు బాలరాజు, ముగితి లక్ష్మణరావు, ముగితి కృష్ణారావు, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ పిన్నింటి మన్మథరావు ఉన్నారు.


గాంధీ విగ్రహాన్ని ప్రారంభిస్తున్న డిఇఒ రవిబాబు

విగ్రహావిష్కరణలు

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

మండలంలోని కురుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలువురు దాతల సహాయంతో ఏర్పాటు చేసిన 14 మంది జాతీయ నాయకులు విగ్రహాలను డిఇఒ ఎ.రవిబాబు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంతమంది నాయకులు విగ్రహాలు ఏర్పాటు చేయడం ఈ పాఠశాలలోనే సూచానని ఆయన ఆనందరం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు అచ్యుతరావు దొర, నాళ్ల ఆదినారాయణ, జి. నర్సింగరావు, టెక్కలి విద్యాశాఖాధికారి విలయన్స్ తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా ప్యాకెట్లు పట్టివేత

ప్రజాశక్తి- కొత్తూరు

మండలంలోని మెట్టూరు బిట్-వన్ డెప్పిగూడకు చెందిన ఇసాయి ధర్మారావు, సవర ముఖలింగంలు నాటుసారా ప్యాకెట్లతో మంగళవారం పట్టుబడ్డారని ఎస్ఐ ఐ.కె.వెంకటేష్ తెలిపారు. కొత్తూరు నుంచి హిరమండలం వైపు ద్విచక్ర వాహనంపై 50 నాటుసారా ప్యాకెట్లతో వెళ్తున్నారని అన్నారు. ముందస్తు సమాచారం అందడంతో దాడులు నిర్వహించిన సారా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. బైక్‌ను, సారా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

గిరిజనులకు వైద్యం చేస్తే సమాచారం ఇవ్వాలి

ఐటిడిఎ పిఒ స్వప్నిల్ పవర్ జగన్నాథం


మాట్లాడుతున్న పిఒ ఐటిడిఎ పిఒ స్వప్నిల్ పవర్ జగన్నాథం

ప్రజాశక్తి- కొత్తూరు

ప్రైవేట్ క్లినిక్‌ల్లో గిరిజనులకు వైద్యం చేస్తే ముందుగా ఐటిడిఎ సమాచారం ఇవ్వాలని పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట ఐటిడిఎ పిఒ స్వప్నిల్ పవర్ జగన్నాథం ఆదేశించారు. పాలకొండ రోడ్డులోని లలిత క్లినిక్‌ను మంగళవారం తనిఖీ చేశారు. అక్కడ నుంచి స్థానిక ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లారు. ఆస్పత్రిని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు బాగున్నాయని రోగులు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యులు హేమంత్ ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది కొరత ఉందని పిఒ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ కె.బాలకృష్ణ సెలవుపై వెళ్లడంతో పౌర సేవలు నిలిచిపోయాయని, ఒబిసి కావాలంటే మాన్యువల్‌గా ఇస్తామంటున్నారని, దీని వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థులు పిఒ దృష్టికి తీసుకెళ్లారు. పిఒ స్పందించి సాయంత్రానికి ధ్రువపత్రాలను అందజేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగే మెట్టూరులోని ఆస్పత్రి నిర్మాణానికి స్థల కోసం వివరాలు సేకరించారు. స్థల సమస్యగా ఉందని గ్రామస్తులు బుర్లె శ్రీనివాసరావు, పడాల నాగభూషణరావు పిఒ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఎంపిడిఒ నీరజ, ఇన్‌ఛార్జి తహశీల్దార్ సిహెచ్.భీమారావు, కురిగాం పిహెచ్‌సి వైద్యులు పెద్దిన ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

రాత్రివేళ కౌన్సెలింగ్

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

పారామెడికల్ కోర్సుల్లో ప్రవేశానికి సంబంధించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. 500 మంది దరఖాస్తు చేసుకోగా, సోమవారం 200 మందికి, మంగళవారం 300 మందికి కౌన్సెలింగ్ నిర్వహించారు. మంగళవారం ఎక్కువ మంది విద్యార్థులు కావడం, సరైన ఏర్పాట్లు లేకపోవడంతో రాత్రివేళ కౌన్సెలింగ్ నిర్వహించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. కౌన్సెలింగ్ రెండు రోజులు కాకుండా సాయంత్రానికి పూర్తయ్యేలా సమయం కేటాయిస్తే సమస్య ఉండేది కాదు. విద్యార్థుల సంఖ్య బట్టి పనిదినాలు కేటాయించలేదు. ఇంత విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. రాత్రి కౌన్సెలింగ్ ఇవాళ అందుకు తగ్గ ఏర్పాట్లు కూడా అధికారులు చేయలేదు. కౌన్సెలింగ్‌లో జాప్యంతో దూర ప్రాంత విద్యార్థులు ఇబ్బంది పడ్డారు.


రాత్రివేళ నిర్వహిస్తున్న కౌన్సెలింగ్

ఉలిక్కిపడిన ఉద్దానం

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుపల్లి వద్ద మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. అందులో జిల్లాకు చెందనివారు ఉన్నారంటూ ప్రచారం కావడంతో అమరవీరుల బంధుమిత్రుల కమిటీ సభ్యులు, వివిధ ప్రజా సంఘాలు నాయకులు, మావో అభిమానులు ఆందోళనకు గురయ్యారు. పోలీసులు వద్ద ఉన్న సమాచారం మేరకు జిల్లాలో వజ్రపుకొత్తూరు మండలం బాతుపురానికి చెందిన చెల్లూరు నారాయణ అలియాస్ సురేష్, మెట్టూరు జోగారావులు మాత్రమే అండర్‌గ్రౌండ్‌లో ఉన్నారు. చెల్లూరు నారాయణ కేంద్ర కమిటీ సభ్యునిగా కొనసాగుతున్నారు. జోగారావు రాష్ట్ర కమిటీలో ఉన్నట్టు తెలుస్తుంది. మేరేడ్పల్లి ఎన్‌కౌంటర్‌లో చెల్లూరు నారాయణ కూడా ఉన్నారని కొన్ని ప్రచార మాధ్యమాల్లో వార్తలు రావడంతో ఉద్దాన ప్రాంత వాసులు ఉలిక్కిపడ్డారు. దీంతో చెల్లూరు నారాయణ ఇంటికి అమరవీరుల బంధుమిత్రుల కమిటీ సభ్యులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, గ్రామస్తులు చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి వాకబు చేశారు. అయితే తమకు ఏలాంటి సమాచారం లేదని వారు చెప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అప్పటికీ రాష్ట్రస్థాయిలో ఉన్న నాయకులతో ఫోన్లో అమరవీరుల బంధుమిత్రులు కమిటీ సభ్యులు సమాచారం సేకరించే ప్రయత్నం చేశారు. మధ్యాహ్నం సమయంలో ఎన్‌కౌంటరులో మృతిచెందిన వారిపేర్లు, ఫొటోలు సోషల్ మీడియాలో ప్రత్యక్షమయ్యాయి. అందులో చెల్లూరు నారాయణ పేరుగాని, ఫొటో గాని లేకపోవడంతో నారాయణపై వచ్చిన ప్రచారంలో వాస్తవం లేదని గ్రామస్తులతో పాటు. వివిధ ప్రజాసంఘాలు పేర్కొన్నాయి. అయితే చెల్లూరు నారాయణ పోలీసుల అదుపులో ఉన్నట్లయితే వెంటనే కోర్టులో హాజరుపర్చాలని అమరవీరుల బంధుమిత్రుల కమిటీ జిల్లా అధ్యక్షులు జోగి కోదండరావు కోరారు.

వైసిపి నాయకుల నిరసన

ప్రజాశక్తి- నరసన్నపేట



నిరసన తెలుపుతున్న వైసిపి నాయకులు

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసిపి నాయకులు కృష్ణచైతన్య పిలుపుతో ప్రజాగ్రహ జ్వాలలు కట్టలు తెంచుకుని అన్ని తరగతులకు చెందిన వారు శాంతియుత నిరసన ర్యాలీలో పాల్గొన్నారని, నిరసన ర్యాలీ విజయవంతం కావడంతో కూటమి ప్రభుత్వ నాయకులకు మింగుడు పడడం లేదని వైసిపి ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణచైతన్యపై కేసు నమోదు చేయడాన్ని నిరసస్తూ... స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులను చేతబట్టి మంగళవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని తప్పుడు కేసులు నమోదు చేయగలరని, కానీ, ప్రజాగ్రహ జ్వాలను మాత్రం కట్టడి చేయలేరనే విషయం గుర్తించాలని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గం ఎస్‌సి అనుబంధ విభాగం అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు, జిల్లా ఎస్‌సి సెల్ ఉప అధ్యక్షులు సతివాడ రామినాయుడు, సర్పంచ్ బురల్లి శంకర్, జిల్లా ఎస్‌సి సెల్ కార్యదర్శి కోటిపల్లి శ్రీనివాసరావు, వైసిపి మండల అధ్యక్షులు నవిరి పోతయ్య, మండల క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు పల్లి గోపాల్ పాల్గొన్నారు.

అపరాల సాగుపై అవగాహన

ప్రజాశక్తి- శ్రీకాకుళం రూరల్

వరి, మొక్కజొన్న, వేరుశనగ, నువ్వులు, పెసర, మినుము కూరగాయ పంటలు సాగు సమస్యలపై వ్యవసాయ విద్యార్థులు రైతులకు అవగాహన కలిగించారు. మండలంలోని నైర ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు చల్లవానిపేటలో మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు పి.గురుమూర్తి, హేమంత్ మాట్లాడుతూ పీకపురుగు, కాండం కుళ్లు పరిశీలించాలన్నారు. మొక్కల మొవ్వులలో కార్బోపురన్ 3 జి గుళికలు ఎకరాకు 3 కిలోలు చొప్పున వేయాలన్నారు. చిక్కుడులో కయతొలుచు పురుగు నివారణకు క్లోరోపైరిఫోస్ మందును ఎకరాకు 500 మిల్లీలీటర్లు, లీటరు నీటికి 2.5 మిల్లీలీటర్లు చొప్పున కలిపి పిచికారీ చేయాలన్నారు. పెసరలో రసం పీల్చుపురుగు నివారణకు క్లోరోపైరిఫోస్ మందును ఎకరాకు 500 మిల్లీలీటర్లు, లీటరు నీటికి 2.5 మిల్లీలీటర్లు చొప్పున కలిపి పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో రైతులు బగ్గు సురేష్, బగ్గు రమేష్, చంద్రశేఖర్, అప్పారావు, నాగభూషణ్, రాజు, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.


రోగులను పరీక్షస్తున్న వైద్య సిబ్బంది

ఉచిత వైద్య శిబిరం

మండలంలోని బైరవానిపేటలో నైర ఆచార్య ఎన్‌జిరంగా వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి పెద్ద సంఖ్యలో రోగులు పాల్గొన్నారు. రోగులకు డాక్టర్ చైతన్య వైద్య పక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ వై.సుజన, ఎన్.శ్రీసంధ్య పాల్గొన్నారు.

టిడిపితోనే అభివృద్ధి

ప్రజాశక్తి- నరసన్నపేట


గత కొన్నేళ్లుగా టిడదిపి సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తున్నానని, త్వరలో నిర్వహించనున్న సర్పంచ్ నేతింటి భారతి పోటీ చేస్తారని ఆమె భర్త విశ్వేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నరసన్నపేట ప్రజలందరూ తనకు ఆదరిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పిస్తారనే సంపూర్ణ నమ్మకం ఉందని అన్నారు. తాగునీరు, పారిశుధ్యం, మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతానని తెలిపారు.


మాట్లాడుతున్న విశ్వేశ్వరరావు

తృటిలో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి- పొందూరు

పొందూరు అంబేద్కర్ కూడలిలో క్వారీ చిప్స్ లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ చక్రం విరగడంతో తృటిలో ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదాన్ని చూసిన ప్రతి ఒక్కరూ ఒక్క సారిగా తెలంగాణాలోని చేవెళ్ల ఘటనను గుర్తుచేసుకున్నారు. రాపాక కూడలి నుంచి రాజాం వైపు క్వారీ చిప్స్ లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ అంబేద్కర్ కూడలిలోని స్పీడ్ బ్రేకర్‌ను దాటుతుంది. ఈ క్రమంలో వెనుకవైపు చక్రం విరిగిపోయింది. దీంతో ఒక్కసారిగా రోడ్డు మధ్యభాగం వైపు ఒరిగిపోయి తలుపు ఊడడంతో చిప్స్ అంతా రహదారిపై పడిపోయాయి. ఆ సమయంలో అటువైపుగా ఎటువంటి వాహనం రాకపోవడంతో ప్రమాదం తప్పింది. ఇదేవిధంగా ఈనెల 3న తెలంగాణాలోని చెవెళ్ల వద్ద బస్సును రాళ్లలోడుతో వెళ్తున్న టిప్పర్ ఢీకొనడంతో బస్సులో ఉన్న వారందరిపై రాళ్లు పడిపోయాయి. ఈ ప్రమాదంలో 19 మంది మృతి చెందిన విషయం విదితమే. ఇప్పుడు ఈ ట్రాక్టర్ ప్రమాదాన్ని చూసిన చూపురులు ఆ ప్రమాదాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ ప్రాంతంలో క్వారీలు, స్టోన్ క్రషర్లు ఎక్కువగా ఉండడంతో నిత్యం క్వారీ వాహనాలు రాకపోకలుతో రద్దీగా ఉంటుంది. పరిమితికి మించిన లోడులతో క్వారీ వాహనాలు తిరుగుతూ రోడ్డుపై రాళ్లు పడిపోతుంటాయి. దీనిపై పోలీసులు, సంబంధిత యాజమాన్యాలు పట్టించుకోకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అంటూ పలువురు భయాందోళనలను వ్యక్తం చేస్తున్నారు.


రోడ్డుపై పడిన చిప్స్

అటవీ భూముల్లో అక్రమ నిర్మాణాలు!

ప్రజాశక్తి- పోలాకి

మండలంలోని కోస్తా ప్రాంతంలో ఉన్న ఫారెస్టు భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా పట్టించుకునే నాథుడే లేరని పలువురు ఆరోపిస్తున్నారు. మండలంలోని గుప్పెడుపేట పంచాయతీ చిన్న కొవిరిపేట అటవీ భూముల్లో అక్రమ ఇంటి నిర్మాణాన్ని అటవీ శాఖ అధికారులు గతంలో అడ్డుకున్నారు. గ్రామానికి చెందిన ఒకరు అటవీ భూముల్లో అక్రమ నిర్మాణం చేపడుతున్నారని ఫిర్యాదు అందింది. ఈ మేరకు పరిశీలించిన అధికారులు ఎటువంటి నిర్మాణం చేపట్టవద్దని నిర్మాణదారులను హెచ్చరించారు. పని నిలుపుదల చేయాలని రెండు రోజుల క్రితం ఆదేశించారు. ఒక్కరోజు మాత్రమే పని నిలుపుదల చేసిన ఆక్రమణదారులు మరుసటి రోజు నుంచి ఇంటి నిర్మాణ పనులు చేపడుతున్నారు. అటవీశాఖ అధికారులు కానీ, పంచాయతీ అధికారులు పనులు నిలుపుదల చేసేందుకు ఎటువంటి ప్రయత్నాలు చేయడం లేదు. విలువైన ప్రభుత్వ అటవీ భూమి అన్యాక్రాంతమవుతున్నా అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు అంటున్నారు.

దీనిపై అటవీశాఖ అధికారులకు వివరణ కోరగా దాని సర్వే చేస్తున్నామని, దానిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అయితే అటవీశాఖ అధికారులు సర్వేలతో కాలయాపన తప్ప చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


అక్రమంగా నిర్మిస్తున్న ఇల్లు

డ్రగ్స్‌పై అవగాహనా ర్యాలీ

పలాస : మాదకద్రవ్య రహిత భారత్‌ను సాధించేందుకు ఏర్పాటైన నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. జాతీయ సేవా పథకం ఆధ్వర్యాన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఇందులో ప్రిన్సిపాల్ కె.నరసింహమూర్తి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు కొండల మధుబాబు, తమ్మినేని వాసుదేవరావు, తమ్మినాన పాపారావు, అధ్యాపకుడు బి.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలస : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు నషాముక్త్ భారత అభియాన్‌పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి ప్రధాన రహదారిలో ఈ ర్యాలీ నిర్వహించి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రిన్సిపాల్ బి.శ్యాంసుందర్ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కె.రాజారావు, జె.రవి పాల్గొన్నారు.


రణస్థలం : సంతకాలను సేకరిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

పిపిపికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ

ప్రజాశక్తి- రణస్థలం

మండలంలోని పతివాడపాలెంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి మాజీ సభ్యులు బొంతు జగన్నాథం, నాయకులు రెడ్డి సత్యమప్పలనాయుడు, మంత్రి స్వామినాయుడు, రెడ్డి సత్యనారాయణ, వంజరాపు శ్రీరాములు, కడగళ్ల తవుడు, రెడ్డి బంగారు తాత, రెడ్డి సీతప్పడు పాల్గొన్నారు.

పొందూరు: పిపిపికి వ్యతిరేకంగా వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ ఆధ్వర్యాన మండలంలో కేశవదాసుపురం, నందివాడ, బురిడికంచరాం, లోలుగు, కృష్ణాపురం, దల్లిపేట, బాణాం గ్రామాల్లో రచ్చబండ నిర్వహించి సంతకాలను సేకరించారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, జెడ్‌పిటిసి లోలుగు కాంతారావు, వైసిపి నాయకులు చింతాడ సత్యప్రసాద్, మొకర శంకరరావు, లింగాల చిరంజీవి, మజ్జి గోపాలకృష్ణ, గంట్యాడ రమేష్ పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న మేనేజర్ సురేష్

సైబర్ మోసాలపై అప్రమత్తం

ప్రజాశక్తి- కవిటి

సైబర్ నేరాలు రోజురోజుకు అధికమవుతున్న నేపథ్యంలో ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఎస్‌బిఐ ఆధ్వర్యాన మంగళవారం కవిటి బస్టాండ్‌లో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ప్రయాణికులు, వ్యాపారులు, స్థానికులకు బ్యాంకు సిబ్బంది ప్రత్యేకంగా పాంప్లెట్‌లు అందించి సైబర్ మోసాల రకాలు, వాటి నివారణపై సమాచారం అందించారు. ఈ సందర్భం గా ఎస్‌బిఐ కవిటి బ్రాంచ్ మేనేజర్ సురేష్ మాట్లాడుతూ తెలియని నంబర్ల నుంచి వచ్చే కాల్స్, మెసేజ్‌లు, ఒటిపి అడిగే లింకులు పూర్తిగా నమ్మొద్దు. ఎవరూ బ్యాంకు తరుపున ఒటిపి, ఖాతా వివరాలు అడగరు. ప్రజలు స్వల్ప నిర్లక్ష్యం వహిస్తే వేలల్లో, లక్షల్లో నష్టపోతున్నారు. ప్రతిఒక్కరూ సైబర్ సెక్యూరిటీపై కనీస అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఆన్‌లైన్ చెల్లింపులు, యుపిఐ లావాదేవీలు, సోషల్ మీడియా అకౌంట్లకు బల మైన పాస్‌వర్డ్‌లు ఉంచాలని, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దని సురేష్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌బిఐ కవిటి బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు క్షేత్రస్థాయి పర్యటనలు అవసరం

ప్రజాశక్తి- కవిటి

విద్యార్థులకు క్షేత్రస్థాయి పర్యటనలు అవసరమని ఇచ్ఛాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు అన్నారు. ఇచ్ఛాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఎస్‌సి బోటనీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మంగళవారం రాజపురంలోని పౌల్ట్రీ పరిశ్రమను సందర్శించారు. తరగతి బోధనతో పాటు ప్రత్యక్ష అనుభవం కల్పించే లక్ష్యంతో ఆదేశాల మేరకు జూవాలజీ అధ్యాపకురాలు డాక్టర్ శాంత, బోటనీ అధ్యాపకులు తెలుకుల బృందావనం విద్యార్థులను కవిటి మండలం రాజపురం పరిసరాల్లో నిర్వహిస్తున్న పౌల్ట్రీ ఫార్మ్‌కు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా విద్యార్థులు బోయిలర్స్, లేయర్స్ పెంపక విధానం, దేశీయ, విదేశీ జాతులు, ముఖ్యంగా వైట్ లెగ్ హార్న్ జాతి ప్రత్యేకతల గురించి పౌల్ట్రీ నిర్వాహకుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పర్యటన విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెంపొందించిందని అధ్యాపకులు తెలిపారు.

దత్తతపై అవగాహన

కోటబొమ్మాళి: బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కోటబొమ్మాళి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో ఐసిడిఎస్ సిడిపిఒ సిహెచ్.హైమావతి ఆధ్వర్యాన కార్యకర్తలు సూపర్‌వైజర్లతో మంగళవారం దత్తతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా బాలల రక్షణ విభాగం కౌన్సిలర్ డి.సీతారాములు మాట్లాడుతూ చట్టపరమైన దత్తత వల్ల కలిగే ప్రయోజనాలు తెలియజేస్తూ అనాధికార దత్తత చట్టరీత్యా నేరమని తెలిజేశారు. కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ ఎం.సునీత పాల్గొన్నారు.

గార : సమాజంలో కుటుంబ వ్యవస్థ పటిష్టతకు, భూమిపై మానవ మనుగడకు సృష్టిలో మహిళకు మాతృత్వం ఒక వరమని, చట్టపరమైన దత్తత అందుకు మరో మార్గమని ఐసిడిఎస్ పిఒ శోభారాణి తెలిపారు. గారలో చిన్న పిల్లల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. తులసి, లక్ష్మి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం


జలుమూరు : ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి

ప్రజాశక్తి- జలుమూరు

రైతుల నుంచి ధాన్యం గింజా కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. మండలంలోని చల్లవానిపేట ఎఒ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు దళారులకు ధాన్యం విక్రయించరాదని సూచించా రు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలులో తేమ శాతం, తూకాలను స్థానిక టెక్నికల్ అసిస్టెంట్ సాయంతో సరిచూసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తారని తెలిపారు. కొనుగోలు చేసిన 48 గంటల్లోపు రైతుల బ్యాంకు ఖాతాల్లోకి డబ్బులు జమవుతాయని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, తహశీల్దార్, ఎంపిడిఒ వ్యవసయశాఖ అధికారులు, సర్పంచ్‌లు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్ : మండలంలోని లంకాంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే గొండు శంకర్ ప్రారంభించారు. కార్యక్రమంలో తహశీల్దార్ గణపతిరావు, అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ రజని, ఎఒ నవీన్, టిడిపి మండల అధ్యక్షులు ఎం.శ్రీనివాసరావు, చిట్టి రవికుమార్, చిట్టి మోహన్ పాల్గొన్నారు.

పలాస : మండలంలోని రెంటికోటలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, తహశీల్దార్ కళ్యాణచక్రవర్తి, పిఎసిఎస్ చైర్మన్ వంకల కూర్మారావు పాల్గొన్నారు.

సరుబుజ్జిలి : రైతు పండించే ప్రతి ధాన్యపు గింజా కొనుగోలే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ అన్నారు. మండలంలోని కొత్తకోట సహకార సంఘం ఆధ్వర్యాన చిన్నకాగితాపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.


పొందూరు మాట్లాడుతున్న వెంకటసత్యనారాయణ

పొందూరు : మండలంలోని కనిమెట్ట పిఎసిఎస్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కూన వెంకట సత్యనారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు వండాన మురళి, సిఇఒ ఎర్నేన పాపినాయుడు, పిఎసిఎస్ డైరెక్టర్లు దుంపల సత్యం, కింజరాపు వెంకటరమణ, సర్పంచ్ ప్రతినిధి గంగాధరరావు, ఎంపిటిసి ప్రతినిధి కూన కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ అన్నెపు శ్రీనివాసరావు, ఎఒ శ్రీనివాసుబాబు, కూటమి నాయకులు సీపాన శ్రీరంగానాయకులు, గాడు నారాయణరావు, కూటికుప్పల హనుమంతురావు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు మృతి


వెంకటరమణ (ఫైల్)

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకుడు పప్పల వెంకట రమణ (54) మంగళవారం ఆకస్మిం గా మృతి చెందారు. ప్రిన్సిపాల్ పోలినాయుడు సిబ్బందితో సమావే శం ఏర్పాటు చేశారు. సమావేశంలో కూర్చున్న అధ్యాపకుడు ఒక్కసారిగా కుప్పకూలిపో యాడు. వెంటనే స్పందించిన సిబ్బంది డే అండ్ నైట్ సమీపంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లిరు. వైద్యులు పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. దీంతో కళాశాలలో విషాదం నెలకొంది. పొందూరు మండలం ధర్మపురం గ్రామానికి చెందిన వెంకటరమణ నగరంలోని పట్టణం పిఎన్ కాలనీలో నివాసం ఉంటు న్నాడు. గెండెపోటుతో మృతి చెందినట్లు భావిస్తున్నారు.

ప్రసవాల సంఖ్య పెంచాలి

టెక్కలి : గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రా పరిధిలో బాలింతలకు పౌష్టికాహారం అందిస్తునే... మరోపక్క ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలని టెక్కలి ఐసిడిఎస్ పిఒ శతపతి విద్య కోరారు. కార్యాలయంలో అంగన్వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణులకు, బాలింతలకు ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన పథకంపై అవగాహన పెంచాలన్నారు. ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాలు పెంచి మహిళా, శిశు మరణాల సంఖ్యను తగ్గించాలన్నారు. అంతకుముందు మండలంలోని భీంపురం, జీడిపేట, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లల ఎదుగులను పర్యవేక్షించారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ ఈశ్వరి పాల్గొన్నారు.


కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఐసిడిఎస్ పిఒ విద్య


మాట్లాడుతున్న ఎంపిడిఒ నరసింహ ప్రసాద్ పండా

సుస్థిర అభివృద్ధిపై శిక్షణ

ప్రజాశక్తి- మెళియాపుట్టి

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సుస్థిర అభివృద్ధిపై సర్పంచ్‌లకు, ఉప సర్పంచ్‌లకు, కార్యదర్శులకు ఎంపిడిఒ నరసింహ ప్రసాద్ పండా మంగళవారం శిక్షణ ఇచ్చారు. సుస్థిర అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రస్తుత పురోగతి, గ్రామస్థాయి సమస్యలు, పరిష్కార మార్గాలపై ఈ సందర్భంగా చర్చించారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, పరిశు భ్రత, తాగునీటి సరఫరా, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై అధికారులు వివరాలు సమర్పించారు. పంచాయతీల పనితీరును మరింత మెరుగుపరచాలని, ప్రజలకు సమయానుసారం సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి బి.ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

నందిగాం : మండల పరిషత్ ఆవరణలో క్లీన్ అండ్ గ్రీన్‌పై సర్పంచ్‌లకు, ఉప సర్పంచ్‌లకు, కార్యదర్శులకు సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఒ హరికృష్ణ, ఎంఒటి గోపీనాథ్, డిపిఆర్‌సి మెంబర్ పి.ఆనందరావు, కార్యదర్శులు పాల్గొన్నారు.

కొత్తూరు : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ నీరజ సర్పంచ్‌లకు, ఉప సర్పంచ్‌లకు, కార్యదర్శులకు పరిశుభ్రత పచ్చదనంపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎఒ బి.వి.రాంప్రసాద్ పాల్గొన్నారు.

కవిటి: పారిశుధ్యం, పరిశుభ్రత వంటి ప్రజారోగ్య అంశాలపై అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం తగదని ఎంపిడిఒ ఎల్.త్రినాథ్ మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లకు, ఉప సర్పంచ్‌లకు, కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ వరప్రసాదరావు, ఎం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

ప్రజాశక్తి- రణస్థలం

మండలంలోని దేరసాంలో దేరసాం సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యాన ప్రతినెలా నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం 20 మంది పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిరుపేదలు మాట్లాడుతూ ప్రతినెలా కడుపు నిండా అన్నం పెడుతున్న సంక్షేమ సేవా సమితి సభ్యులకు రుణపడి ఉంటామని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, సభ్యులు పాల్గొన్నారు.

కవిటి: మండలంలోని బొరివంకకు చెందిన నిరుపేద ప్రసాద్ రౌలో కుటుంబానికి ఉద్దానం యూత్ క్లబ్ ఆధ్వర్యాన మంగళవారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అసిరి పోలమ్మ అమృత కలశం సేవా కార్యక్రమంలో భాగంగా రెండు నెలలకు సరిపడే సరుకులను క్లబ్ సభ్యులు అందజేశారు. కార్యక్రమానికి కావలసిన ఆర్థిక సహాయాన్ని క్లబ్ కార్యదర్శి శాలిని వెంకటేష్ అందించగా, పంపిణీ కార్యక్రమం ఎంపిటిసి దుద్ది సతీష్ కుమార్ పర్యవేక్షణలో చేపట్టారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు దీనబంధు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో సానుకూల మార్పు తేవడమే మా క్లబ్ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ గౌరవ సభ్యులు కేశవరావు, పూర్ణచందర్, సభ్యులు తిరుపతి, నారాయణ, కాళిదాస్, ధర్మారావు, దొంబురు, రాజు పాల్గొన్నారు.


రణస్థలం : సరుకులను పంపిణీ చేస్తున్న సభ్యులు

గ్రంథాలయాలు విజయాలకు సోపానాలు

లావేరు: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా లావేరు శాఖాగ్రంథాలయంలో ప్రాథమిక స్థాయి విద్యార్థులకు మ్యూజికల్ చైర్స్ పోటీలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మురపాక శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని అన్నారు. ఈ ఆటల్లో ఎం.బిందుమాధవి, ఐ.ప్రణీత, ఎం.భవ్య, ఆర్.షర్మిలకు బహుమతులు లభించాయి. అలాగే జై.సాయి, ఎస్.దీక్షిత్, ఐ.శ్రీను, ఎం.కుశల, ఎదేవిశ్రీలకు బహుమతులు లభించాయి. వీరికి ఈ నెల 20న ముగింపు సభలో బహుమతులు అందజేస్తామని శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో లిటిల్ స్కూల్ కరస్పాండెంట్ నీలిమ, ప్రిన్సిపాల్ బాలరాజు, సత్యసాయి స్కూల్ ప్రిన్సిపాల్ పి.కళ్యాణి, కె.పార్వతి పాల్గొన్నారు.

బూర్జ : బూర్జ శాఖాగ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు గ్రంథాలయాధికారి కె.సునీత జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సోంపేట : విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగపరచుకుని విజయాలకు దగ్గరవ్వాలని, అప్పుడే భవిష్యత్‌కు బలం చేకూరుతుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా కొర్లంలోని బాపూజీ గ్రంథాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ సభ్యులు రాంబుడ్డి గణపతి, పెద్దింటి చందు, రాంబుడ్డి గంగారావు, పెద్దింటి రాజేష్, రాంబుడ్డి ఉమా మహేశ్వరరావు, సివంగి రాము, సివంగి సంతోష్, మల్లేన నీలకంఠం, రాంబుడ్డి యాదగిరి పాల్గొన్నారు.


లావేరు: కుర్చీ ఆట ఆడుతున్న చిన్నారులు

నందిగాం: నందిగాం శాఖాగ్రంథాలయంలో గ్రంథాలయాధికారి ఎస్.ఉదయ్ కిరణ్ ఆధ్వర్యాన జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు గ్రంథాలయం ఉపయోగాలు, పర్యావరం, పరిశుభ్రతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

టెక్కలి : స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు సమాజంలో మానవ సంబంధాలు అనే అంశంపై ఉపన్యాసం, వ్యాసరచన పోటీలు నిర్వహించామని గ్రంథాలయాధికారి బి.రూపావతి తెలిపారు. ఈ పోటీలను ప్రధానోపాధ్యాయులు ఎస్.శోభా రాణి ఆధ్వర్యాన నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నంబాళ్ల వాణిశ్రీ, బి.స్వాతి, ఎ.రమాదేవి, జి.శ్రీదేవి, సంధ్యారాణి పాల్గొన్నారు.

కొత్తూరు : కొత్తూరు శాఖాగ్రంథాలయంలో గ్రంథాలయాధికారి టి.ఇందిర అధ్యక్షతన 8, 9,10 తరగతులకు నీటి సంరక్షణ-మన భవిష్యత్ రక్షణ అనే అంశంపై వ్యాసరచన, 6,7 తరగతులకు సమయ పాలన-ప్రాముఖ్యత అనే అంశంపై డిబేటింగ్ నిర్వహించారు.

మెళియాపుట్టి : గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని జెడ్‌పిహెచ్ హైస్కూల్‌లో గ్రంథాలయాధికారి ఆర్.అనురాధ ఆధ్వర్యాన విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. జిఎస్‌టి 2.0 అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఆరు నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా ఎంఇఒలు ఎస్.దేవేంద్రరావు, పద్మనాభరావు, జెడ్‌పిహెచ్ స్కూల్ హెచ్‌ఎం మహాలక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, నలంద పబ్లిక్ స్కూల్, కెజిబివి ఉపాధ్యాయులు ప్రియాంక, గణేష్, సహాయకురాలు హేమలత పాల్గొన్నారు.

అలాతే ఎంపిపి స్కూల్‌లో 3, 4, 5వ తరగతి విద్యార్థులకు 'ప్లాస్టిక్ వినియోగం వల్ల లాభాలు-నష్టాలు' అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గోవిందరావు, ఉపాధ్యాయులు రఘుపతి, లక్ష్మనరావు, నలంద పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులు ధర్మారావు, నీలిమ పాల్గొన్నారు.

ఆమదాలవలస : పట్టణంలోని బొడ్డేపల్లిపేట శాఖాగ్రంథాలయంలో 'నైతిక విలువలు' అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన మొత్తం 32 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు అంపోలు సూర్యారావు, తమ్మినేని సూర్యనారాయణలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.


మాట్లాడుతున్న ఎసిఇ చంద్రభూషణ్

ఎసిఇ ఆకస్మిక తనిఖీ

మెళియాపుట్టి: మండలంలోని చాపర జిల్లా పరిషత్ పాఠశాలను అసిస్టెంట్ కమిషన్ ఎగ్జామినర్ చంద్రభూషణ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల పరీక్షల నిర్వహణ, బుక్‌లెట్స్, ప్రగతి కార్డులు, వాటిలో నమోదు చేసిన మార్కులు, గ్రేడింగ్ విధానం, తరగతి గదుల్లో బోధన, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, పాఠశాల, గదుల పరిశుభ్రత, మధ్యాహ్న భోజన వంటకాల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి అభిప్రాయాలు కూడా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎసిఇ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వ్యాసగీతతో పాటు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. రాబోయే పరీక్షల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా బోధనను మరింత పటిష్టం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఇఒలు ఎస్.దేవేం దరరావు, ఎం.పద్మనాభరావు, శ్రీను, సంతోష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పశువైద్యాధికారులు

మేలురకం పశువులతో అధిక ఆదాయం

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

స్వయం సహాయక సంఘ సభ్యులు మేలైన రకం పశువులు కొనుగోలు చేసి తద్వారా అధిక ఆదాయం సంపాదించి కుటుంబ జీవన ప్రమాణ స్థాయి పెంచుకోవాలని పశు సంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లోకనాథం అన్నారు. మండల సమైక్య కార్యాలయంలో పశుసంవర్ధక శాఖ, వెలుగు సిబ్బందికి మంగళవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. పశువులకు ఇన్స్యూరెన్స్, కొనుగోలులో పాటించాల్సిన ప్రమాణాలు గురించి వివరించారు. కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్లు కిరణ్, ప్రజ్ఞచైతన్య, ఎపిఎం టి.సూర్యనారాయణ, మండల సమైక్య సెక్రటరీ బి.అన్నపూర్ణ పాల్గొన్నారు.

పలువురు ఆర్థికసాయం

ప్రజాశక్తి- కవిటి

హిరమండలం గ్రామానికి చెందిన గొంతు కేన్సర్ బాధితుడు కళింగపట్నం గురునాథ్‌కు డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం సేవా ఫౌండేషన్ అండగా నిలిచింది. బాధితుడి స్వగృహానికి చేరుకుని రూ.పది వేలు ఆర్థికసాయం, 25 కిలోల బియ్యాన్ని అందించిన ఫౌండేషన్ తమ సేవాభావాన్ని మరోసారి చాటుకుంది. జిల్లాలో ఎక్కడైనా అవసరమున్న వారికి అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఫౌండేషన్ చర్యలను స్థానికులు అభినందిస్తున్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శరత్ చంద్ర పాఢీ, బగాతి బాలామణి పాల్గొన్నారు.

సంతబొమ్మాళి : మండలంలోని ఆకులసతివానిపేటకు చెందిన బోన్ కేన్సర్ బాధితుడు ఇచ్ఛాపురం యోగి చికిత్స కోసం అమెరికాలోని సాఫ్ట్‌వేర్ ఉద్యోగి శిర్ల కిరణ్ కుమార్ రూ.పది వేలు ఆర్థికసాయం అందించారు. యోగి చికిత్సకు రూ.25 లక్షలు అవసరమని తెలుసుకుని మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా ఈ సాయం అందించారు. కిరణ్ కుమార్‌కు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రెడ్డి సూరిబాబు మాస్టర్, గేదెల శివారెడ్డి, ఇప్పిలి అప్పన్న పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

పలాస : మండలంలోని ఉదయపురానికి చెందిన కోరాడ రామయ్య ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి లోడగల కామేశ్వరరావు యాదవ్ మృతుడు కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులకు అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు వార్డు కౌన్సిలర్ గురుటి సూర్యనారాయణ, కౌన్సిలర్ ప్రతినిధి డొక్కరి శంకరరావు, క్యాజు లేబర్ యూనియన్ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి, మాజీ కౌన్సిలర్ కొవ్వూరు సురేష్‌కుమార్, పలాస ప్రభుత్వాస్పత్రి డైరెక్టర్ దడియాల నరసింహులు, కొల్లకోట సుధాకర్, బద్రి గోపాలరావు, డొక్కరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆడపిల్లల హక్కులు పరిరక్షిద్దాం

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఆడ పిల్లల హక్కులను పరరక్షించడం అందరి బాధ్యత అని తహశీల్దార్ ఎన్.వెంకటరావు అన్నారు. బాలల హక్కుల పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం తహశీల్దార్ కార్యాలయం నుంచి అంగన్వాడీ కార్యకర్తలు నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ జంక్షన్ వద్ద మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో అందరిలాగే ఆడ పిల్లలకు, చిన్నారులకు కొన్ని హక్కులు ఉన్నాయని, ఆ హక్కుల గురించి అవగాహన అవసరమని అన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిఒ వి.రాజేశ్వరి పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీ సిబ్బంది